ప్రజాశక్తి

మంగళవారం 31 డిసెంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కష్టాల సాగు..!



- బుడమేరు, కృష్ణా వరదలకు ముంపునకు గురైన పంటలు
- రైతు, కౌలురైతులకు అందని పెట్టుబడి సాయం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రకృతి వైపరీత్యాలు, దళారులు, రైస్ మిల్లర్ల దోపిడిలో రైతులు నలిగిపోతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌ను పరిశీలించినప్పుడు ఈ విషయాలు తేటతెల్లం అవుతాయి. భారీ వర్షాలు, కృష్ణా, బుడమేరు వరదలకు, పరివాహక ప్రాంతాల్లో వేల ఎకరాలు పంటలు ముంపుకు గురయ్యాయి.కౌలు రైతులకు బ్యాంకుల నుంచి పంట రుణాలు అందక అవస్థలు పడ్డారు. మరోపక్క ప్రభుత్వం పెట్టుబడి సాయం విడుదల చేయలేదు.

ముంపు నష్టం....మిల్లర్ల దోపిడి

ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లాలో 1,55,973 హెక్టార్లలో వ్యవసాయ పంటలు సాగయ్యాయి. దీనిలో అత్యధికంగా 1,51,718 హెక్టార్లలో వరి సాగయింది. సెప్టెంబర్ చివరివారం, అక్టోబర్ మొదటి వారంలో కృష్ణా నదికి, బుడమేరు వాగుకు వచ్చిన వరదలు పరివాహక ప్రాంతాలను ముంచెత్తాయి. 50 వేల హెక్టార్లకు పైగా పంటలు ముంపుకు గురయ్యాయి. నిబంధనలను సాకుగా చూపి 33 శాతంపైగా నష్టపోయిన పంటలను ప్రభుత్వం గుర్తించింది. 22,872. 81 హెక్టార్లలో పంట నష్టపోయిన 37,765 మంది రైతులకు రూ. 56,70,87, 116 పరిహారం అందించింది. నదీ, వాగు పరివాహక ప్రాంతంలోని ఉద్యాన పంటలు భారీగా దెబ్బతిన్నాయి.

అల్పపీడనాలతో ఉక్కిరి బిక్కిరి

డిసెంబర్‌లో బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలతో సాధారణ పద్ధతుల్లో వరి కోతలకు వాతావరణం సహకరించలేదు. ఎక్కువ మంది యంత్రాలతో నూర్చారు. తేమశాతం ఎక్కువ వుందనే కారణాలను చూపుతూ కనీస మద్దతు ధరలో 75 కిలోల బస్తాకు రూ. 200 నుంచి 350 వరకు మిల్లర్లు తగ్గించి కొనుగోలు చేశారు. ఈ విధంగా ధాన్యం అమ్మకాల్లోనూ రైతులు నష్టపోయారు. దీంతో వరి మాగాణుల్లో రెండో పంటగా (మిగతా 2లో)

నూతన ఒరవడితో నిర్మాణాత్మక అభివృద్ధి

- స్వర్ణాంధ్ర @ 2047 ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టి
- టూరిజం హబ్‌గా జిల్లాను తీర్చిదిద్దేందుకు కసరత్తు
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ



కొత్త సంవత్సరంలో నూతన ఒరవడితో నిర్మాణాత్మక అభివృద్ధికి చేసే కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, సమష్టి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ వీసీ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా సమగ్రాభివృద్ధికి కొత్త సంవత్సరంలో చేపట్టనున్న కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరించారు. కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు టీమ్ ఎన్‌టీఆర్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర @ 2047 ప్రణాళికల అమలుపై ప్రత్యేక దృష్టిపెడతామన్నారు. పారిశ్రామిక వృద్ధితో పాటు పెద్దఎత్తున ఉపాధి సృష్టికి వీలు కల్పించే ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సేవా రంగం వృద్ధిలో భాగంగా జిల్లాను టూరిజం హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్త టూరిజం ప్యాకేజీ రూపకల్పనకు భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. పర్యాటక గైడ్ల ఏర్పాటు వంటి ప్రయోగాత్మక కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. నవ రాజధాని అమరావతికి ముఖద్వారమైన (మిగతా 2లో)



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

3 నుంచి సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ

- తిరువూరులో ప్రజాప్రదర్శన, బహిరంగ సభ
- పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ జనవరి 3, 4, 5 తేదీల్లో తిరువూరులో జరుగుతాయని, ఈ సందర్భంగా 3న జరిగే ప్రజాప్రదర్శన, బహిరంగ సభను ప్రజలు జయప్రదం చేయాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ పిలుపునిచ్చారు. విజయవాడ గవర్నర్‌పేట శ్రీశ్రీ భవన్‌లో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోయి సత్యబాబులతో కలిసి డివి కృష్ణ మాట్లాడారు. ముందుగా మహాసభ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం డివి కృష్ణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల్లో నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలను సమీక్షించుకొని, రాబోయే మూడేళ్ల కాలానికి భవిష్యత్ కర్తవ్యాలను ఈ మహాసభలో రూపొందిస్తామన్నారు. గడిచిన మూడు సంవత్సరాల కాలంలో విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేసినట్లు తెలిపారు. ప్రధానంగా కిడ్నీ సమస్యపై ఎ.కొండూరు మండలంతో పాటు తిరువూరు, గంపలగూడెం, మైలవరం, రెడ్డిగూడెం మండలాల్లో పెద్ద ఎత్తున కిడ్నీ సమస్యపై ఉద్యమించామన్నారు. కిడ్నీ సమస్యపై ఏడు సంవత్సరాలుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడంతో సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ధాన్యం బకాయిల కోసం పోరాటినట్లు తెలిపారు. విజయవాడ కృష్ణలంకలో కృష్ణా రిటైనింగ్ వాల్ నిర్మాణంపై ఏళ్ల తరబడి చేసిన ప్రజాందోళన ఫలితంగా గత ప్రభుత్వం (మిగతా 2లో)

రేషన్ బియ్యం మాయం కేసులో నిందితుల అరెస్టు

- పేర్ని జయసుధకు ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

పేర్ని నానికి చెందిన గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం కేసులో సోమవారం నిందితులను అరెస్టు చేశారు. ఎ2గా మానస తేజతో పాటు సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, పెడన మండలం చినపుల్లపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ బోట్ల నాగ మంగారావు, రైస్ మిల్లర్ ఆంజనేయులును పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అయితే రేషన్ బియ్యం మాయం ఆరోపణల కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధకు కృష్ణాజిల్లా కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పేర్ని జయసుధపై రేషన్ బియ్యం మాయం కేసులో 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బెయిల్ మంజూరు చేస్తూ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. ప్రభుత్వ న్యాయవాది వాదనకు ఏకీభవించలేదు. తీర్పు వెలువడించిన న్యాయమూర్తి పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశించారు. జయసుధ పేరిట ఉన్న గౌడౌన్‌కు అద్దెకు ఇవ్వగా అక్కడున్న రేషన్ బియ్యం దారి మళ్లిందనే ఆరోపణలున్నాయి.

ప్రజాశక్తి కలంతోనే ఉద్యమాలకు పదును

- ఎంబివికె ఇన్‌ఛార్జి బిఆర్ తులసీరావు
- ప్రజాశక్తి నూతన సంవత్సర కేలండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ

నేటి సమాజంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఉద్యమాలకు పదును పెట్టాలంటే అది ప్రజాశక్తి కలంతోనే సాధ్యమని ఎంబివికె ఇన్‌ఛార్జి బిఆర్ తులసీరావు అన్నారు. విజయవాడ ఎంబివికె భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాశక్తి కన్వీనర్ ఎంబి నాథన్ అధ్యక్షత వహించారు. ముందుగా నూతన సంవత్సర వేడుకల సూచికగా తులసీరావు కేక్ కట్ చేసి ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరించారు. ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తులసీరావు మాట్లాడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ... సమాజ మార్పునకు ప్రజాశక్తి చోదకశక్తిగా నిలుస్తోందన్నారు. 2025 పోరాటాల, ఉద్యమాల సంవత్సరంగా ఉండవచ్చన్నారు. వాస్తవ ప్రజాసంబంధాలు, పురోగమన భావాలు వ్యాప్తి చేస్తూ అక్రమాలకు వ్యతిరేకంగా నిలబడే నిప్పు కణంలా కార్మిక, కష్టజీవులకు అండగా ప్రజాశక్తి నిలబడుతుందన్నారు. ప్రజాశక్తి పత్రిక ఎంత విస్తృతంగా, విస్తారంగా ప్రజల వద్దకు చేరితే అంతగా సమాజ అభ్యున్నతి, పురోగతి ఉంటుందని అన్నారు. పత్రిక స్థాపన సమయంలోనే కాకుండా అనంతరం అనేక ఒడుదుడుకులు (మిగతా 2లో)



ప్రజాశక్తి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంబివికె ఇన్‌ఛార్జి తులసీరావు



డైరీని ఆవిష్కరిస్తున్న సిజిఎం అచ్యుతరావు

విజయవాడ సమగ్రాభివృద్ధికి సమిష్టి కృషి

- ఆటోనగర్ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు పగడ్బందీ ఏర్పాట్లు
- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

ప్రజాశక్తి-విజయవాడ

రోజురోజుకు పెరుగుతున్న విజయవాడ నగర అవసరాలకు తగ్గట్లు దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిందని ఈ నేపథ్యంలో సమిష్టి కృషితో పక్కా ప్రణాళికతో రహదారులతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశతో కలిసి విజయవాడలోని పలు ప్రాంతాల్లో ఎంపి పర్యటించారు. మహానాడు బల్లెంవారి వీధి ప్రాంతంతో పాటు ఆటోనగర్ ప్రాంతంలో పర్యటించి రహదారులతో పాటు లింక్ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ అభివృద్ధి పనుల నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రజలు సజావుగా రాకపోకలు సాగించేందుకు వీలుగా ఇప్పటినుంచే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మహానాడు రోడ్డు నుంచి నిడమానూరు వరకు ఫ్లైఓవర్‌తో పాటు తొలిదశలో గన్నవరం నుంచి మెట్రో కారిడార్ పనులు పూర్తయితే విజయవాడ మరింత శరవేగంగా అభివృద్ధి పథంలో పయనించేందుకు వీలవుతుందన్నారు. ఆటోన్‌గర్ ప్రాంతంలోకి రాకపోకలు సాగించే లారీల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణలో భాగంగా మురళీనగర్ నుంచి బల్లెంవారి వీధి వరకు ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. గన్నవరం విమానాశ్రయానికి రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి ప్రత్యామ్నాయ మార్గంపైనా, రహదారుల పనులపై దృష్టి సారించినట్లు వివరించారు. ఎమ్మెల్యే రామ్మోహన్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగంతో కలిసి నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపి చిన్ని, ఎమ్మెల్యే గద్దె, కలెక్టర్ లక్ష్మీశ

మొదటిపేజీ తరువాయి

నూతన ఒరవడితో నిర్మాణాత్మక అభివృద్ధి

విజయవాడను పరిశుభ్రత, హరిత, సమృద్ధి నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధికీ సమ ప్రాధాన్యమిస్తున్నామని, కొత్త సంవత్సరంలోనూ ఇదే పంథా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పథకాల ప్రయోజనం తప్పక అందుతుందని స్పష్టం చేశారు. డబ్బు ఆదాతో పాటు ప్రతి ఒక్కరినీ పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా నడిపించేందుకు పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని కొత్త సంవత్సరంలో మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

3 నుంచి సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ

రూ.220 కోట్లు కేటాయించి నిర్మించిందన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో కాంట్రాక్టు కార్మికులు 80 మందిని తొలగించగా ఎనిమిది నెలలు పోరాటం చేసి వారికి అండగా నిలిచామన్నారు. విజయవాడ నగరంలో చెత్తపై పన్ను, నీటిమీటర్లకు వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటలు చేయడంతో పాటు, మీటర్ల ఏర్పాటును అడ్డుకున్నట్లు తెలిపారు. ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సిపిఎం చేస్తోందన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఆయా సమస్యలపై ఆందోళనలు, పోరాటాలే కాకుండా ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో సేవా కార్యక్రమాల్లోనూ సిపిఎం ముందుందన్నారు. భారీ వర్షాల కారణంగా కృష్ణానది, బుడమేరుకు వరదల సందర్భంగా ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధిత ప్రజలకు సేవ చేయడానికి పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలు 400మ మంది అహర్నిశలు పని చేశారని చెప్పారు. విజయవాడ నగరంలో 15 కేంద్రాల ద్వారా 1.85 లక్షల మందికి భోజనం వసతి, జిల్లాలో ఇతర ప్రాంతాల్లో మొత్తంగా 23 కేంద్రాలు పెట్టి బాధితులకు భోజనం అందించినట్లు చెప్పారు. తుపాన్లు వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పటిచడంలో అనేక పోరాటాలు చేశామన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో వైద్యం అందించే కృషి చేశామన్నారు. మహిళలకు కుట్టుశిక్షణా, బ్యూటిఫికేషన్ వంటి కోర్సులు ఉచితంగా నేర్పుతూ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు చెప్పారు. అంగన్‌వాడీ, ఆశాలు, ముఠా, మున్సిపల్, ఆటో, ఇతర కార్మిక రంగాల సమ్మెలకు, ఆందోళనలకు సిపిఎం అండగా నిలబడిందన్నారు.

ప్రజాశక్తి కలంతోనే ఉద్యమాలకు పదును

ఎదుర్కొని నేడు శాఖోపశాఖలుగా విస్తరిస్తుందని, ఈ విస్తరణలో సంస్థలోని ఉద్యోగులు, సిబ్బంది శ్రమ, కృషి ఎంతో దాగి ఉందని అన్నారు. చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ యు-ట్యూబ్, సోషల్ మీడియా వంటి వాటి వైపు ప్రజాశక్తిని మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రజాశక్తి విస్తరణలో ఉద్యోగ, సిబ్బంది కృషి ఎంతో దాగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ సభ్యులు డి యోహాన్, సిహెచ్ కృష్ణ, డి.రాంబాబు, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

కష్టాల సాగు..!

అపరాలు సాగులోనూ ఆలస్యం అయింది. దిగుబడులపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కౌలు రైతులకు అందని రుణాలు

జిల్లాలోని 75 శాతం విస్తీర్ణంలోని వ్యవసాయ భూములను రెండు లక్షల మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది 70 వేల మందికి మాత్రమే క్రాప్ కల్టివేషన్ రైట్ కార్డులు (సిసిఆర్‌సి)లను ప్రభుత్వం మంజూరు చేసింది. మూడు వేల కోట్లకుపైగా ఖరీఫ్ రుణాలు అందిస్తే ఆరు వేల మంది రైతులకు మాత్రమే రూ. 40 కోట్లు అందించింది. దీంతో అత్యధికులు పంటల పెట్టుబడికి ప్రయివేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాలిన పరిస్థితి ఏర్పడింది.

అక్కరకు రాని పెట్టుబడి సాయం

జిల్లాలోని 1,77,910 మంది రైతులకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఒకొక్కరికి రూ. 7 వేలు చొప్పున పెట్టుబడి సాయం అందించారు. ఈ సాయం రైతులకు ఎంతో కొంత ప్రయోజనకరంగా ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో రూ.20 వేలు అందిస్తామని ఎన్నికల్లో హామి ఇచ్చింది. అయితే ఈ సీజన్‌లో పెట్టుబడి సాయం విడుదలవ్వకపోవడంతో పంటల ఖర్చులు రైతులకు భారంగా మారాయి.

అప్రజాస్వామికంగా నీటి సంఘాల ఎన్నికలు

- మీ కోసంలో ఫిర్యాదు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

జగనన్న విదేశీ విద్య పథకానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. ఈ పథకం ద్వారా విదేశాల్లోని యూనివర్శిటీల్లో ఉన్నత చదువులు చదువుతున్న లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అమెరికాలో ఎంబిఎ చదువుతున్న తమ కుమారుడు భానుఫణికుమార్ ఫీజులు చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్నాడని అవనిగడ్డకు చెందిన కోడూరు సాంబశివరావు వాపోయారు. వెంటనే ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో వినతిపత్రం అందించారు. పలు సమస్యలు పరిష్కరించాలని వినతులు అందించారు. తటివర్రు కనుమలకోడు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలను నిబంధనలకు విరుద్ధంగా అప్రజాస్వామికంగా నిర్వహించారని గుడివాడ రూరల్ మండలం సీపూడికి చెందిన చప్పిడి భీమేశ్వరరావు తెలిపారు. ఇక్కడ 12 ప్రాదేశిక నియోజకవర్గాల్లో(టిసి) ఎనిమిది టిసిలకు ఎన్నికలు నిర్వహించారని, మిగిలిన నాలుగు టిసిలకు ఎన్నికలు పూర్తయిన తర్వాత మాత్రమే నీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల అధికారికి చెప్పినా తమ అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకోలేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గ్రామ సచివాలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన వీరంకి చిరంజీవి, బాజీలు వినతిపత్రం అందించారు. నందివాడ మండలం దండిగానిపూడి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 338లోని 1.57 ఎకరాల్లో దళితులు సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించి రొయ్యల చెరువు తవ్వారని, ఈ భూమిని దళితులకు ఇప్పించాలని పొణుకుమాడుకు చెందిన బి.వెంకన్న అధికారులకు వినతిపత్రం అందించారు. నాగాయలంక మండలం తలగడదీవిలోని శ్మశానస్థలంలోని గ్రామ ఉమ్మడి చెరువును ఆక్రమించి అక్రమంగా రొయ్యలు సాగు చేస్తున్నారని, అధికారులు చర్యలు తీసుకోవాలని ఎం. సుబ్రహ్మణ్యం వినతిపత్రం అందించారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 31వ తేదీ మంగళవారం వంద శాతం పెన్షన్ల పంపిణీకి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై కలెక్టరేట్ నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే సరిదిద్ది ఉదయం ఆరు గంటల నుంచే పెన్షన్ల పంపిణీని ప్రారంభించాలన్నారు. జిల్లాలో 2,30,619 పెన్షన్లకు రూ.98.19 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అర్జీలను స్వీకరించిన అనంతరం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నమోదయ్యే అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు నిర్దేశ గడువులోగా తగిన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. విఎంసిలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులు పది ఫిర్యాదులు అందుకున్నారు.

యుటిఎఫ్ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తిరువూరు : జనవరి 5 నుండి 8 వరకు కాకినాడలో జరగ నున్న యూటీ ఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి.మనోహర్ కుమార్ పిలుపు నిచ్చారు. యుటిఎఫ్ ఏర్పడి 50 ఏళ్ళు అయిన సందర్భంగా సభలను



జయప్రదం చేయాలని విజయవాడ నుండి తిరువూరు వరకు సోమవారం నిర్వహించిన ప్రచార జాతాలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, సహాధ్యక్షురాలు పి.లీల, రాష్ట్ర కౌన్సిలర్ డి.అపర్ణ, బి.ప్రమీల, ఎం.శ్రీనివాస్, తిరువూరు, గంపల గూడెం, ఏ కొండూరు మండలాల నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

మైలవరం గ్రామ కాపురస్తులు బత్తిన సామ్రాజ్యం w/o వెంకటేశ్వరరావు (లేటు) మైలవరంగ్రామంలో ఆర్. ఎస్. నెం.409-5ఏ లో య.1-15సెంట్లు స్థిరాస్తి సేరి మేరక భూమి కలదు. సదరు భూమికి సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ 106/1988 మరియు డిటో గ్రామ ఆర్.ఎస్ నెం.45 లో దాఖలా య.2.00ట్లు మేరక భూమి కలదు. సదరు భూమికి సంబంధించిన డాక్యుమెంట్ నెం.47/1978 మైలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడింది. సదరు భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులను తీసుకొని ఇటీవల జిరాక్స్ నిమిత్తంమైలవరం సెంటర్కు వెళుతుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపోయాయి. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
బత్తిన సామ్రాజ్యం,
W/o వెంకటేశ్వరరావు,(లేటు)
ఇంటి నెంబరు 7-92. చిన్న రామాలయం,
మైలవరం, ఎన్టీఆర్ జిల్లా.
సెల్ నెంబర్.9948933087.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ACB మోపిదేవి శాఖ ఫోన్:08671-257237, 9908524842
బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొన్న ఖాతాదారు మా బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి గడువు తీరిననూ, నోటీసులు పంపిననూ ఋణం తీర్చనందు వలన ది. 08-01-2025 బుధవారం సాయంత్రం 5-30 గం.లకు వేలం వేయుటకు నిర్ణయించటమైనది. వేలంపాటలో పాల్గొన దలచిన వారు పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకు గాని, నిలుపుటకు గానీ, రద్దు పరచుటకుగానీ బ్రాంచి మేనేజరుకు సర్వాధికారములు కలదు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరని యెడల క్రింద తెలుపబడిన వారిపై కోర్టుద్వారా చర్య తీసుకొనబడును.

క్రమసంఖ్య	ఖాతా నెంబరు	పేరు/చిరునామా	బరువు గ్రా.లలో
1.	40783581777	గొరిపర్తి సుక్కమ్మ భర్త: ఉయ్యూరు ACB మోపిదేవి, కృష్ణాజిల్లా - 521125 సెల్ : 9573057757	15.90

తేది: 30-12-2024
ACB మోపిదేవి

సం/- బ్రాంచి మేనేజరు,
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా,
ACB మోపిదేవిశాఖ

'మీకోసం'లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన మీకోసంలో ప్రజల నుండి డి ఆర్ వో కె చంద్రశేఖర రావు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) చాలా ఎఫెక్టివ్ గా నిర్వహిస్తున్న మాదిరిగా మండలాల్లో కూడా నిర్వహించాలనే లక్ష్యంతో సోమవారం జిల్లా కలెక్టర్ పమిడిముక్కల ఆకస్మికంగా సందర్శించి మీకోసం నిర్వహణ పరిశీలించారన్నారు. కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి శ్రీదేవి, సివిల్ సప్లై డిఎం పద్మాదేవి, జడ్పీ సీఈవో కె. కన్నమనాయుడు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జే.జ్యోతి, డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ శర్మిష్ట, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి పాల్గొన్నారు.

లోకేష్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

జనవరి 3వ తేదీన రాష్ట్ర మానవ వనరుల అభివద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ మచిలీపట్నం,హిందూ కళాశాల, లేడీ యంప్తిల్ కళాశాలలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని,కాబట్టి ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని డి ఆర్ వో సంబంధిత అధికారులకు సూచించారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

నారాయణపురం నుండి బంటుమిల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినిలకు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినిలు సోమవారం కలక్టరేట్ లో జరిగిన మీ కోసం కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం



బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్న విద్యార్థులు

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఈ.ప్రేమ్ ఎస్.సమరం లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు జె.అస్మిత జి.భార్గవి ఎన్.సువర్ణ కుమారి టి.కార్తీక్ జి.వెంకట నాని విద్యార్థిని తల్లిదండ్రులుచంద్రిక భారతి విజయలక్ష్మి అరుణ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న బోడే ప్రసాద్

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-కంకిపాడు : అధికారంలో ఉన్న సమయంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తొమ్మిది సార్లు పెంచిందని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విమర్శించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అమరావతి, పోలవరంలను నిర్లక్ష్యం చేశారని, రాష్ట్ర అభివద్ధి లేకుండా చేశారన్నారు. మూడు రాజధానులు అని చెప్పి మూడు రూపాయలు కూడా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాటు రాష్ట్రంలో రోడ్లు దారుణంగా మారాయని, తమ ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు రూ. 800 కోట్లు మంజూరు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త ముప్పారాజ, తెలుగుదేశం పార్టీ కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకర్ బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కంకిపాడు : పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ అందరి మన్ననలు పొందుతున్నారని కంకిపాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆరు నెలలుగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివద్ధి పనులు చేపట్టి, సుమారుగా రూ.50 కోట్ల నిధులను సాధించి, త్వరితగతిన పూర్తిచేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి మాత్రమే కాకుండా, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా బీద, బడుగు బలహీన వర్గాలకు ఆర్ధికంగా భరోసా ఇస్తున్నారన్నారు.

కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లాలో 25 మండలాల్లో 497 గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులకు 10 లక్షల ప్రమాద భీమా, ఇఎస్ఐ, పిఎఫ్, గుర్తింపుకార్డులు, లైవరీ (బట్టలు, సబ్బులు, నూనెలు వగైరా) ఉద్యోగ భద్రత, కనీస వేతనం, బకాయి వేతనాలు ప్రభుత్వం యిచ్చిన జిఓలు అమలు పర్చాలని కోరుతూ గ్రామపంచాయితీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ కష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మీ కోసం కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు , కొడాలి శ్రీనివాసరావు, మద్రాపు పోలినాయుడులు మాట్లాడుతూ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ప్రమాదభీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

.వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా కోశాధికారి ఎం రామకష్ణ, ఉపాధ్యక్షుడు తలారి సాల్మన్ రాజు, కార్యదర్శివర్గ సభ్యులు ఎం జగన్, తాతారావు, కె నాగరాజు తదితరులు ఉన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎన్‌టిఆర్ స్టేడియం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : నందమూరి తారకరామరావు స్టేడియం 2025 డైరీని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు కాకొల్లు భస్కాకరరావు, జగన్‌మోహనరావు, పంద్రాజు సాంబయ్య, లోయ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

వరద నష్టపరిహారం అందించాలని వినతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : వరద నష్టపరిహారం తన కుటుంబానికి అందలేదని ఈ విషయం పై అనేకమార్లు అర్జీ పెట్టుకున్న ఉన్నతాధికారులు పట్టించుకోలేదని తోట్లవల్లూరు గ్రామానికి చెందిన లంక అశోక్ కుమార్ సోమవారం మచిలీపట్నంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. నార్త్ వల్లూరు గ్రామంలో తన తండ్రి లంక వెంకటేశ్వరరావు 3.75ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని బొప్పాయి పంట సాగు చేశారని, తన భార్య లంక శ్రీలత ఒక ఎకరం పసుపు, గుమ్మడి పంట 1.50ఎకరాలు సాగు చేశారని ఇటీవల వచ్చిన వరదలకు తమ పంటలు పూర్తిగా నాశనం అయ్యాయని అయినప్పటికీ తన కుటుంబానికి వరద నష్టపరిహారం అందలేదన్నారు. నాతోపాటు ఇంకా 40 మంది బాధిత రైతులు తో కూడిన అర్జీను కలెక్టర్ కార్యాలయంలో అందించామని తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు అర్జీలు పెట్టుకున్న ఉన్నతాధికారుల సైతం తమ అర్జీలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

లంకపల్లిలో చోరీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధి లంకపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన ఉపాధ్యా యుడు లుక్కా కోటేశ్వరరావు దంపతులు ఈ నెల 24వ తేదీన విజయవాడలో నివాసముంటున్న కుమార్తె వద్దకు వెళ్లి అక్కడే ఉంటున్నారు. సోమవారం కోటేశ్వరరావు ఇంటి సమీపంలో ఉంటున్న వారు ఇంటి తలుపులు తెరచి ఉన్నట్లు గుర్తించి ఆయనకు సమాచారం అందించారు. కోటేశ్వరరావు ఇంటికి వచ్చి చూసి బీరువాలోని నగలు, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఘంటసాల ఎస్ఐ ప్రతాప్ రెడ్డి ఉన్నతాధికారులకు సమాచారం అందించి సంఘటనా ప్రాంతాన్ని సిబ్బందితో కలసి పరిశీలించారు. అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్, సీఐ ఈశ్వరరావులు కోటేశ్వరరావు ఇంటిని పరిశీలించి అతని వద్ద నుంచి సమాచారం సేకరించారు. మచిలీపట్నం నుంచి వచ్చిన క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ బందాలు తనిఖీలు చేశాయి. 75 గ్రాముల బంగారం, లక్ష రూపాయల నగదు చోరీకి గురైనట్లు కోటేశ్వరరావు పోలీసులకు తెలియజేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలిపారు.

వరికుప్పలు దగ్ధంపై విచారణ చేయాలి

ప్రజాశక్తి- కోడూరు : వరి కుప్పలు దగ్ధం కేసులో పోలీసులు సమగ్ర విచారణ చేసి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా తగు చర్యలు చేపట్టి బాధిత రైతులకు న్యాయం చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలి వెంకట్రామ్ కోరారు. సోమవారం నక్కవానిదారి గ్రామంలో బాధిత రైతులు, అప్పికట్ల వెంకటేశ్వరరావు(బుజ్జి), అప్పికట్ల నాంచారయ్య సభ్యులను వెంకట్రామ్ పరామర్శించి, వివరాలను అడిగి తెలుసుకుని సంఘ టన స్థలాన్ని పరా మర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉం టామని భరోసా ఇచ్చారు. కూటమి నేతలు, కడవ కొల్లు నాంచారయ్య, కడవకొల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూహక్కు కల్పించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం, కేసరపల్లి శివారు వెంకట నరసింహాపురంలోని రీ.సర్వే నెం. 67 లోని పేదవారి సేద్యపు భూమికి యాజమాన్య హక్కు కల్పించాలని కోరుతూ లబ్ధిదారులు రెవెన్యూ అధికా రులకు వినతి పత్రం సమర్పించారు. సోమవారం విఎస్‌పురంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మోదుగుమూడి వెంకటేశ్వరరావు, బడుగు మరియదాసు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్ష లేకుండా చూడాలి : ఎంపిడిఒ



గుడివాడలో మాట్లాడుతున్న ఎంపిడివో విష్ణుప్రసాద్

ప్రజాశక్తి - గుడివాడ : కిశోరి వికాసం ద్వారా లింగ వివక్షత లేకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడివో బివై విష్ణుప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో ఐసిడియస్ ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడియస్ అధికారిణి విజయఫ్లోరెన్స్, 2టౌన్ సిఐ నాగప్రసాద్‌తో కలసి, ఎంపిడివో విష్ణుప్రసాద్ మాట్లాడుతూ లింగ వివక్షత, నైపుణ్యం ఉపాధి, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, ఆత్మరక్షణ, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలను అరికట్టడం, లైంగిక వేధింపులు తదితర వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియం సిహెచ్ ప్రసాద్‌కుమార్, ఐసిపిఎస్ శిరిషా, హైల్త్ కన్వీనర్ రామారావు, సూపర్వైజర్లు ఎ.జయంతి, కె.నాగజ్యోతి, బికెడి భావానీ, నజీర్ ఉన్నీసా, అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంతో ఎదుర్కోవాలని మండల డిప్యూటీ తాసిల్దార్ తోట శ్రీలత సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశంలో సోమవారం జరిగిన మహిళా వద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోరీ వికాసం మండల స్థాయి శిక్షణా కార్యక్రమం సూపర్వైజర్ సిహెచ్.ఆదిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత, ఈఓఆర్డి రవిశంకర్, చల్లపల్లి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్ని వెంకట మాధవేంద్రరావు, ఉత్తమ జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతేపల్లి దాస్ పాల్గొన్నారు

షేర్ సర్టిఫికేట్ పోయినది

బొప్పన హరినీడు, 40-25-19/7, కోగంటి వారి వీధి, పటమటలంక, విజయవాడ, చెందిన నా యొక్క VELJAN DENISON LIMITED, Telangana కు చెందిన కంపెనీ షేర్ సర్టిఫికేట్ పోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది నంబరుకు తెలియజేయగలరు.

Ph: 77992 12222

కమ్యూనిస్టు ఉద్యమంలో ఎన్నో చారిత్రక ఘట్టాలు

కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక చారిత్రక ఘట్టాలకు ఉమ్మడి కృష్ణాజిల్లా (ఎన్‌టిఆర్ జిల్లా) కేంద్రంగా నిలిచింది. 1942లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించిన అనంతరం రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమస్యలపైన కమ్యూనిస్టులు పోరాడారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజలు ఎప్పుడు, ఎక్కడ కష్టాల్లో ఉన్నా.. ఎర్రజెండా భుజాన వేసుకొని కమ్యూనిస్టు అక్కడ ప్రత్యక్షమయ్యేవాడు. ఈ నేపథ్యంలోనే 1944లో బెజవాడలో జరిగిన అఖిల భారత కిసాన్‌సభ మహాసభను విజయవంతంగా నిర్వహించగలిగారు. ఈ మహాసభ వచ్చిన జనంతో ఆ రోజున బెజవాడలో ఏ వీధిలో చూసినా జనసంద్రమే కనిపించింది. మహాసభ కోసం 16 ఎకరాల ఆవరణలో రైతు నగర్ నిర్మించారు. 4 వేల మంది రైతు యువకులు కావలసిన ఏర్పాట్లు చూశారు. 450 ప్రచార దళాలు పనిచేశాయి. రెండు వేల గ్రామాలు తిరిగి బహిరంగసభలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా మహాసభల గురించి ప్రచారం చేశాయి. ప్రభుత్వం పెట్టిన అడ్డంకులను తట్టుకొని బహిరంగ సభకు పాతికవేల మంది మహిళలు సహా లక్షమంది ప్రజలు హాజరయ్యారు. ఆంధ్ర చరిత్రలో మహిళలు అంత సంఖ్యలో ఒక రాజకీయ సభకు హాజరవడం అపూర్వమైన విషయం. కనుల పండువుగా జరిగిన ఈ మహాసభ రైతుల్లోనూ, రైతు సంఘ కార్యకర్తల్లోనూ గొప్ప ఉత్సాహాన్ని రేకెత్తించింది.

1948 జనవరి 31న ఆంధ్రలో అప్పటి ప్రభుత్వం సమరశీల ప్రజా ఉద్యమంపైనా, దానికి నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీపైనా దాడిని ప్రారంభించింది. గాంధీజీ హత్య, దాని పర్యవసానంగా ప్రజలకు, ఆర్‌ఎస్‌ఎస్ మూకకూ మధ్య ఏర్పడిన ఘర్షణలూ ఈ ఫాసిస్టు దాడిని సాగించడానికి ఒక సాకుగా ఉపయోగించుకున్నాయి. ఆ రాత్రి బెజవాడలో కమ్యూనిస్టు దినపత్రిక 'ప్రజాశక్తి' కార్యాలయంపైనా, పార్టీ సిటీ కార్యాలయంపైనా, కృష్ణాజిల్లా, ఆంధ్రరాష్ట్ర కమిటీ కార్యాలయాలపైనా, అనేక మంది ప్రముఖ కమ్యూనిస్టులు, వారి సానుభూతిపరుల ఇళ్లపైన పోలీసులు విరుచుకుపడ్డారు. పెద్దఎత్తున అరెస్టులు చేశారు. రాష్ట్ర మహాసభ అనంతరం రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశం అప్పుడు విజయవాడలోనే జరుగుతోంది. ఆంధ్ర కమ్యూనిస్టు నాయకత్వం మొత్తాన్ని నిర్బంధంలోకి తీసుకోవచ్చని ప్రభుత్వం ఆశించింది. ఆకస్మికంగా దాడి జరిపినప్పటికీ ఆ లక్ష్యం నెరవేరలేదు. విజయవాడలో కమ్యూనిస్టు, ట్రేడ్ యూనియన్ కార్యాలయాలపై మొదటి దాడి అనంతరం.. జనవరి 31న ఘర్షణలో ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తుల్లో ఒకరిని హత్య చేశారన్న తప్పుడు ఆరోపణతో మద్రాసు ప్రభుత్వం 79 మందిని అరెస్టు చేసింది. విచారణ తంతుతో రెండు సంవత్సరాలు జాప్యం చేసింది. ఆ కాలంలో ముద్దాయిలకు బెయిల్ నిరాకరించారు. జైళ్లలో నిర్బంధంలోనే ఉంచారు. ఆ తర్వాత పైకేసులో 17 మందికి అక్రమ సమావేశం జరిపారనే పేరుతో రెండు మూడు నెలల వరకూ జైలు శిక్ష విధిస్తూ 1950 జనవరిలో తీర్పు చెప్పారు.

శ్రమదానంతో బందరు కాల్వ పూడికతీత

బందరు కాల్వ పూడుకుపోయి నీటి పారుదల జరగని స్థితిలో మహానాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో కమ్యూనిస్టు పార్టీ కాల్వ పూడిక పని చేపట్టింది. ఈ జయయజ్ఞంలో ఆనాడు వేల మంది రైతులు, రైతు మహిళలు, ప్రజలు వచ్చి శ్రమదానం చేశారు. 1944లో వేలాది మంది కూలీలు పనిలోకి దిగారు. కాలువలో మట్టిపనివారలు, వ్యవసాయ కూలీ, పార్టీ సభ్యుల ముఠాలుచురుకుగా పనిచేశారు. పనిచేస్తున్న పార్టీ సభ్యుల్లో అన్ని తరగతుల రైతులు, విద్యార్థులు, కార్మికులు, వృద్ధులున్నారు. వేలాది మంది స్వచ్ఛందంగా వచ్చి పనిచేశారు. ప్రముఖ రాజకీయ పక్ష నాయకులు ఇలా తట్టా పారా పట్టి, కూలీలతో పాటు పనిచేయడం కనీవినీ ఎరుగని విషయం. పట్టణ మధ్య తరగతివారు ఈ విషయాన్ని గురించి వింతగా చెప్పుకున్నారు. కుల, వర్గ, విచక్షణ లేకుండా, విజ్ఞాన స్థాయిలో తారతమ్యాలు ఆలోచించకుండా, అంతా కలిసి పనిచేయడం చుట్టు పక్కల రైతు కుటుంబాల్లో ఎంతో సంచలనం కలిగించింది. కాలువ మరమ్మతు పనుల్లో పుచ్చలపల్లి సుందరయ్య లాంటి మహానాయకులు మట్టితట్టలు మోసి ఆదర్శంగా నిలిచారు. అనేక మహిళామణులనేకమంది వచ్చి మట్టితవ్వి, తట్టలు మోశారు. పురుష దళాలకు ఏమాత్రం తీసిపోరనిపించారు. చిత్తశుద్ధిగల ప్రజాసేవలో స్త్రీ, పురుష భేదం లేకుండా ధనిక, బీద, కార్మిక, కర్షక, మేధావి, శ్రమజీవి అనే విచక్షణ లేకుండా అందరూ కలిసి వస్తారనే సత్యం కృష్ణా కాలువ మరమ్మతుల్లో రుజువైంది.



మైలవరం జమీందారీ వ్యతిరేక పోరాటం

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి సంఘీభావంగా ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు వెలువెత్తాయి. ఆ పోరాట ప్రభావంతో.. ఈ ప్రాంత ప్రజలను మైలవరం జమీందారీ వ్యతిరేక పోరాటానికి పురికొల్పింది. చదువు సంధ్యలైని అనేకమంది మట్టి మనుషులు పోరాట యోధులయ్యారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ఉద్యమబాట పట్టారు. 'దున్నేవాడిదే భూమి' అని పొలికేక పెట్టారు. జమీందారు అక్రమంగా ఆక్రమించిన భూములు స్వాధీనం చేసుకున్నారు. శత్రువుల దాడులు ఎదుర్కొన్నారు. ప్రతిదాడులకూ సిద్ధపడ్డారు. ఎందరో నేతలు అశేష త్యాగాలు చేశారు. తమ ప్రాణాలను బలిదానం చేశారు. కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు వృధా పోలేదు. ఫలితంగా ఆనాడు కొన్ని వేల ఎకరాలు ప్రజలపరమయ్యాయి. మైలవరం జమీందారీ విధానానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కోదూరు, గణపవరం, వెల్వడం, వెల్లటూరు తదితర అనేక గ్రామాల ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. ఆతరువాత పార్టీ అనేక గ్రామాల్లో ఫీల్డ్ లేబర్ సొసైటీలను ఏర్పరిచింది. వందలాది మంది భాగస్వాములను చేసి ఒక్కో కుటుంబానికి ఎకరం పొలానికి తగ్గకుండా పేదలకు భూమి పంపిణీ జరిగేటట్లు కమ్యూనిస్టు పార్టీ తోడ్పడింది. భూములు పంపిణీ చేయించడమేకాదు. వాటిసాగుకు ఆయా గ్రామాల్లో చెరువులను సైతం పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరిగింది. నేడా భూములు అందమైన మామిడితోటలుగా రూపుదిద్దుకున్నాయి. ఆ పోరాటం నుంచి వచ్చిన అనేక మంది కమ్యూనిస్టులుగా మారారు. ఆ తర్వాత కూడా ఈ తాలూకాలో అనేక భూ పోరాటాలు జరిగాయి.

ఊటుకూరులో మీర్జాపురం జమీందారు దౌష్ట్యాలకు ప్రతిఘటన

తిరువూరు తాలూకా ఊటుకూరు ప్రాంతం మీర్జాపురం జమీందారు కింద ఉండేది. ఆయన క్రూరత్వం గురించి చెప్పుకోవాలంటే.. చెరువుల్లో మొలిచే తుంగను కూడా పేదలను కోసుకువెళ్లనిచ్చేవాడు కాదు. దాన్ని జమీందారే అమ్ముకునేవాడు. ఇంటికప్పుకోసం తుంగ కొనుక్కోలేక పేదలు అవస్థలు పడేవారు. ఈ పరిస్థితిని మార్చేందుకు 1947 మార్చి, ఏప్రిల్ నెలల్లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు జరిగాయి.

గంపలగూడెం కేంద్రంగా ఎన్నో వీరోచిత ఘట్టాలు

గంపలగూడెం గ్రామానికి అతి దగ్గర్లో తెలంగాణా గ్రామాలున్నాయి. కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గంపలగూడెం గ్రామ శాఖలో క్రియాశీలక సభ్యులుగా ఉన్న కార్యకర్తలు, నాయకులు నిజాం సరిహద్దు గ్రామాల్లోని పోరాట కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణా గ్రామాలైన భీమవరం, గోసవీడుల్లో ఆనాటి నిజాం కస్టమ్స్ చెక్‌పోస్టును ధ్వంసం చేసి, అక్కడ పోలీసులను తరిమివేసిన ఘటనల్లో పాల్గొన్నారు. తిరువూరుకూ, గంపలగూడెనికీ దగ్గర్లో ఉన్న నిజాం పోలీసు చెక్ పోస్టును స్వాధీనం చేసుకోవడానికి జరిగిన పోరాటాల్లో భాగంగా నిజాం పోలీసులను తరిమివేసి చెక్‌పోస్టునూ, రికార్డులనూ స్వాధీనం చేసుకొన్నారు.

పెనుగంచిప్రోలు పోలీసు స్టేషన్‌పై దాడి

నాటి నందిగామ తాలూకా మల్కాపురం గ్రామానికి ఎంతో విశిష్టత ఉంది. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం నిర్వహిస్తున్న యోధులు తెలంగాణా సరిహద్దు గ్రామమైన మల్కాపురంలో ఆశ్రయం పొందేవారు. గ్రామస్తులు భోజనాలు పెట్టి వారినెంతో ఆదరించారు. ఆ తర్వాత అనేక మంది యువకులు కమ్యూనిస్టు పార్టీ అభిమానులుగా మారారు. తెలంగాణా దళ నేతలు గ్రామంలో యువకులకు కమ్యూనిస్టు ఉద్యమపథం గురించి వివరించి ఉద్యమ తర్ఫీదు కూడా ఇచ్చారు. తర్వాత గుత్తా 15 మంది యువకులు పెనుగంచిప్రోలు పోలీసు స్టేషన్‌పై దాడి చేసి తుపాకులు లూటీ చేసి తెలంగాణా సాయుధ పోరాటానికి అందజేశారు. ఇలా అనేక ఉద్యమాలకు ఎన్‌టిఆర్ జిల్లా కేంద్రంగా నిలిచింది.

\- డెస్క్

కొత్త ఎసి మోడళ్లను ప్రారంభించేందుకు శామ్‌సంగ్ ప్రణాళిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శామ్‌సంగ్, అగ్రశ్రేణి వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, 2025లో ఒక దజనుకు పైగా ఎయిర్ కండిషనర్ల మోడళ్లను విడుదల చేయనున్న దని సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ తెలిపారు. నగరంలోని శామ్‌సంగ్ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రూమ్ ఎసి విభాగంలో ప్రాధాన్య బ్రాండ్‌గా మారాలని కోరుకుంటున్న శామ్‌సంగ్ కొత్త ఎసి మోడళ్ల కంపెనీ యాజమాన్య బెస్పోక్ ఏఐ సొల్యూషన్ల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. శామ్‌సంగ్ కొత్త ఏసీ శ్రేణి శక్తివంతమైన ఎయిర్ కండిషనర్ కోసం వినియోగదారుల డిమాండ్‌ను పరిష్కరిస్తుందన్నారు. ఇది వేగవంతమైన, సౌకర్యవంతమైన శీతలీకరణ, ఇంధన ఆదా, సౌలభ్యం, మన్నికను గొప్ప సౌందర్యంతో మిళితం చేస్తుందని తెలిపారు.

అసత్య ప్రచారంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొత్తపేట పోలీసులకు కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కొద్ది రోజులుగా సోషల్ మీడియా గ్రూపుల్లో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. తాను 1987వ సంవత్సరం నుండి టిడిపి సభ్యుడనై ఉన్నానని, సదరు పార్టీలో క్రియాశీలకంగా ఉండి పార్టీలో అనేక పదవులు చేసి, నేను టిడిపిలో శాశ్వత సభ్యత్వం కలిగియున్న నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా నాకు ఎటువంటి సంబంధం లేని వైసిపిలో నేను సభ్యుడినని చెబుతూ నా ఫొటో, నా వ్యక్తిగత వివరాలతో ఒక ఫేక్ ఐడి కార్డుని సృష్టించి, నాకు వైసిపిలో సభ్యత్వం ఉన్నట్లు చూపిస్తూ తన వ్యక్తిగత, సామాజిక ప్రతిష్ఠకు భంగం కలిగేలా సదరు ఫేక్ ఐడీ కార్డును వివిధ గ్రూపులకు చేరవేస్తూ కొంతమంది వ్యక్తులు దురుద్దేశ పూర్వకంగా, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఫిరాదులో పేర్కొన్నారు. తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

50వ డివిజన్లో అభివృద్ధి పనులు ప్రారంభం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ అభివృద్ధి పనులను కార్పొరేటర్ బోయి సత్య బాబు సోమవారం ప్రారంభిం చారు. గొల్లపాలెం గట్టు, మహంతి పురం ప్రాంతాల్లో వాటర్ పైపులైన్ల కోసం తవ్విన రోడ్లు, కాలువలు, కల్వర్టుల మరమ్మత్తుల సమస్యలను కార్పొరేటర్ బోయి సత్యబాబు ఇటీవల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా రూ.15 లక్షల వ్యయంతో పనులు మంజూరు చేశారు. ఈ పనులను సోమవారం కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ముందు శుభాకాంక్షలు తెలియజేస్తూ డివిజన్ కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్స్ నిర్మాణాలు త్వరగా మంజూరు చేయాలన్నారు. కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, వర్షం ముంపు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. నగరానికి రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ గ్రాంట్స్ నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ శ్రీనివాస్, స్థానిక సిపిఎం నాయకులు పి.రాజు, కే లక్ష్మణ, సిహెచ్. సత్యారావు, రెడ్డి, తిరుమల. వెంకటలక్ష్మి, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యతోనే సార్థకత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విలువలే ప్రధానంగా విద్యాభ్యాసం సాగినప్పుడే నేర్చుకున్న విద్యకు సార్థకత లభిస్తుందని ప్రముఖ ప్రవచనకర్త 'సమన్వయ సరస్వతి' బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. కె.బి.ఎన్ కళాశాల తెలుగు విభాగం, ఐ.క్యు.ఎ.సి సంయుక్త నిర్వహణలో సోమవారం కళాశాలలో 'విద్య – విలువలు' అంశంపై ప్రవచన కార్యక్రమం జరిగింది. షణ్ముఖ శర్మ మాట్లాడుతూ అస్థిరమైన విలువైన జీవితం అని, క్షణికావేశాలతో జీవితాన్ని అంతం చేసుకోకూడదన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత శారీరక, మానసిక బలాన్ని పెంచుకుని, దేశం కోసం జీవితాన్ని అంకితం చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతు రామకృష్ణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రముఖ చిత్రకారుడు బొండా పెయింటింగ్‌లతో కేలండర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీత శిల్పి డాక్టర్ బొండా జగన్మోహనరావు కుంచె నుంచి జాలువారిన పెయింటింగ్‌లతో కలకత్తాకు చెందిన డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ రూపొందించిన 2025 నూతన సంవత్సర టేబుల్ కేలండర్‌ను 64 కళలు డాట్ కామ్. సంపాదకులు యల్లపు కళాసాగర్ ఆవిష్కరించారు. సోమవారం భవానీపురం హెచ్.బి.కాలనీలోని జగన్మోహనరావు నివాసంలోని బొండా ఆర్ట్ గ్యాలరీలో శ్రీకృష్ణదేవరాయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాత శివాలయం మాజీ ఛైర్మన్ పదిలం రాజశేఖర్ పాల్గొని బొండా జగన్మోహనరావును అభినందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. గిరిజనుల జీవితాలపై బొండా జగన్మోహనరావు వందలాది చిత్రాలను గీశారని, అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులను ఆయన సాధించడం అభినందనీయమన్నారు. బొండా మాట్లాడుతూ తాను ట్రైబల్ లైఫ్‌పై చిత్రించిన 24 పెయింటింగ్‌లతో కలకత్తాకు చెందిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ డ్రీమ్ పెయింట్ బ్రష్ వారు రెండు కేలండర్లను రూపొందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండలం మాజీ ఎంపిటిసి రామినేని వెంకటేశ్వరరావు, విజయవాడ దుర్గా బ్యాంక్ మాజీ వైస్ ఛైర్మన్ అల్లం పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతరావుకు పర్యావరణ కవి పురస్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : డిసెంబర్ 28, 29వ తేదీన విజయవాడలోని కె.బి.యన్ కళాశాలలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన యువకవి లింగనబోయిన హనుమంతరావు ఆలపిస్తాం తీయగా యువగళ సమ్మేళనంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై చక్కని కవితను వినిపించారు. అనంతరం పర్యావరణ కవి పురస్కార ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందుకున్నారు.

నేడు జీ ఛానల్‌లో సరిగమప 'పార్టీకి వేళాయెరా'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 31న జీ తెలుగు ఛానల్‌లో డబుల్ బొనాంజా సరిగమప పార్టీకి వేళాయెరా పేరుతో ప్రత్యేక కార్యక్రమం ప్రసారం చేయనున్నట్లు ఛానల్ ప్రతినిధి కె.రాజేష్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం 31వ తేదీ రాత్రి 10 గంటలకు ప్రసారం అవుతుందని అన్నారు. జనవరి 1న సరికొత్త సీరియల్ చామంతి ప్రసారమవుతుందని తెలిపారు.

పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభం


దేహదారుఢ్య పరీక్షలు పరిశీలిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల కోసం దేహదారుఢ్య పరీక్షలు సోమవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభమయ్యాయి. తొలుత జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఈ పరీక్షలకు హాజరైన అభ్యర్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. రిక్రూట్మెంట్‌లో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి పూర్తిగా పారదర్శకంగా నియామక ప్రక్రియ నిర్వహించేందుకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా దేహదారుఢ్య పరీక్షలను ప్రారంభించి పర్యవేక్షించారు. మొదటి రోజు 254 అభ్యర్థులు హాజరయ్యి పాల్గొనగా, 171 మెయిన్స్ కొరకు అర్హత సాధించగా వివిధ పరీక్షలలో 83 మంది డిస్ క్వాలిఫై అయ్యారు. కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షను పూర్తి చేసిన అభ్యర్థుల కోసం ఈ ఫిజికల్ మెజర్‌మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ నిర్వహణ ప్రారంభమైందని ఎస్‌పి తెలిపారు. ఉమ్మడి కష్ణా జిల్లాలో మొత్తం 7908 మంది అభ్యర్థులు (6279 పురుషులు, 1629 స్త్రీలు) ఈ దేహదారుడ్య పరీక్షలలో పాల్గొంటున్నారన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత జారీ చేసిన తాజా కుల ధవీకరణ పత్రం, నాన్-క్రిమిలేయర్ సర్టిఫికెట్లు, ఆధార్, స్టేజ్-2 సర్టిఫికేట్, స్టడీ సర్టిఫికెట్, మార్కుల జాబితాలు, ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. ఈ నియామక ప్రక్రియలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ , డిఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..


కేలండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నూతన సవంత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా శాఖ ముద్రించిన టేబుల్ కేలెండర్‌ను రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు పి రాము ,జిల్లా కార్యదర్శి తోట వరప్రసాద్, కోశాధికారి బి సురేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఎస్వి రామారావు, శ్రీనివాసరావు , పవన్ కుమార్ ,కోటేశ్వరరావు జి శ్రీనివాసరావు, సలీం, ఎం బాలాజీ,సిహెచ్ సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలు , బి సూరిబాబు, ఎస్ ఏ ఎస్ హుస్సేన్, తాలూకా ప్రెసిడెంట్ పివి పరమేశ్వర రావు, బాల భాస్కర్ మురళి, సుధాకర్, రవీంద్ర, సురేష్, ఎన్ శ్రీనివాస్ సుందర్ రావు, రాంకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న ఎన్జీవోలు

ఉద్యోగులు విజయవాడ సభకు తరలిరావాలి

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా విద్యాసాగర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా మంగళవారం విజయవాడలో జరిగే సభకు గన్నవరం ప్రాంతం నుంచి ఉద్యోగులు ఉపాధ్యాయులు రైతుల తరలిరావాలని ఎన్జీవో అసోసియేషన్ గన్నవరం అధ్యక్షులు సాంబశివరావు పిలుపునిచ్చారు. సోమవారం గన్నవరం ఉంగుటూరు బాపులపాడు మండలాలకు చెందిన ఎన్జీవో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తున్న నాయకుల్లో విద్యాసాగర్ ఒకరన్నారు. ఆయన రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం ఉపాధ్యాయ ఉద్యోగ ఉపాధ్యాయ ఉద్యమాలకు ఊతం అవుతుందన్నారు. అందువల్ల మూడు మండలాల నుంచి అందరూ తరలి వెళ్లాలని కోరారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం నాయకులు నాంచారయ్య, సునీల్ కుమార్, శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో 'విద్యాలయ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఏపీ ప్రైవేట్ స్కూల్స్ డెమోక్రటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో క్రికెట్ లీగ్ మాచ్‌లో విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో విద్యాలయ విద్యార్థిని, విద్యార్థులు పలు క్రీడాంశాలలో బహుమతులు సాధించారు. క్రికెట్ పోటీలలో విద్యాలయ జట్టు విన్నర్స్‌గా నిలిచారు. కబడ్డీ, ఖో-ఖో తదితర గ్రూప్ క్రీడల్లో, తదితర పోటీలలో పలు బహుమతుల సాధించిన విద్యాలయ సీనియర్, జూనియర్ జట్లు రన్నర్‌లుగా నిలవడం గొప్ప విషయమని పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్, శాంతిలు అన్నారు.


విజేతలను అభినందిస్తున్న దృశ్యం

పమిడిముక్కలలో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలో కష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం పర్యటించారు. ముందుగా మండల తాసిల్దార్ కార్యాలయంలో మీకోసం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ కోసం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఆన్లైన్ చేసి పరిష్కారాన్ని తెలియజేస్తామని అన్నారు. అనంతరం పమిడిముక్కల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌ను తిలకించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ నైపుణ్యం కలిగి ఉండాలని తెలిపార. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ నవీన్ కుమార్, మండల అభివద్ధి అధికారి డి వెంకటేశ్వరరావు, ఎస్సై బి. శీను, వెటర్నరీ అసిస్టెంట్ రామ్ నరేష్, పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముళ్లపూడి సునీత, నీటి సంఘం అధ్యక్షులు నాదెళ్ల సుబ్రహ్మణ్యం , హెచ్ఎం కేశవ నారాయణ, ఎంఇఒ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు వింటున్న కలెక్టర్ డికె బాలాజీ

విద్యాసామాగ్రి అందజేత



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కూరాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు వివిధ రకాల సామాగ్రిని సోమవారం అందజేశారు. పూర్వ విద్యార్థిని పులి ప్రశాంతి జన్మదినం సంద ర్భంగా విద్యార్థినీ విద్యార్థు లకు పేడ్స్, జామెంట్రీ బాక్స్, పెన్సిల్స్, ఎరేజర్స్, స్టాఫ్ నర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ ఎం నిరాకర్, అంగన్వాడి కార్యకర్త పి. రజిని, సీఆర్పీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని చిన్నగొన్నూరు పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం రెవెన్యూ సదస్సు ను నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కోటప్రోలు నాగు కోరారు. గ్రామంలోని రైతులు, గ్రామస్తులు వారి వారి భూ సమస్యలపై అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఐ పి శివకుమార్, వీఆర్వోలు వసుంధర, కందుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హోంమంత్రితో ఎంపి భేటీ

ప్రజాశక్తి-విజయవాడ : తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయి పది సంవత్సరాలు కావస్తోన్నప్పటికీ కేంద్రం నుండి రావాల్సిన 118 కీలక శిక్షణ సంస్థల ఏర్పాటు జరగలేదని కేంద్ర హెూంశాఖ కమిటిలో సభ్యుడు, ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో హెూం, విపత్తు నిర్వహణ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో హెూంమంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. తన పేషీకి వచ్చిన ఎంపి కేశినేని శివనాథ్ కు మంత్రి అనిత సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మంత్రి అనితకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించటంతో పాటు శ్రీ వెంకటేశ్వరస్వామి కొండ పల్లి బొమ్మను బహుకరించారు. ఈ సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటోన్న నేపథ్యంలో పోలీస్ స్టేషన్స్, జైళ్ల ఆధునీకరించేందుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం హెూం మినిస్టర్ అనితతో కలిసి కషి చేస్తానని తెలిపారు. కేంద్ర హెూం శాఖ కమిటిలో సభ్యుడిగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను హెూంమంత్రి అనిత నేతత్వంలో జనవరి 8,9 తేదీల్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాని కలిసి త్వరలో వివరిస్తామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికష్ణ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ పరిధిలోని పదిమంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పంపిణీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో పదిమందికి రూ ఎనిమిది లక్షల 59 వేల002 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో 82 మంది లబ్ధిదారులకు రూ 61 లక్షల 13 767 లు సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి జడ్పిటిసి ఎం మల్లికార్జునరావు, టిడిపి నాయకులు బండే రాఘవ, మేడికొండ విజయ్, లబ్ధిదారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పేదవర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ మండలాలకు చెందిన 25 మందికి మంజూరైన రూ.56 లక్షల 95 వేల 837 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణీ చేశారు.


అవనిగడ్డలో చెక్కులు అందిస్తున్న ఎంఎల్ఏ బుద్ధప్రసాద్

పాఠశాల నిర్మాణ పనులకు అంచనాలు రూపొందించాలి


మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీ పాఠశాలలో పూర్తి నిర్మాణ పనులకు అవసరమైన అంచనాలను రూపొందించాలని ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ అధికారులను ఆదేశించారు. మచిలీపట్నంలో ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీ పాఠశాలను సోమవారం ఎంఏ షరీఫ్ అధికారులతో కలిసి సందర్శించారు. సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి భవన నిర్మాణ పనులు పునాదుల దగ్గరే ఆగిపోవడానికి గల కారణాలు తెలుసుకుని, నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. పాఠశాలలో ప్రస్తుతం ఉన్న మైనారిటీ విద్యార్థుల సంఖ్యను ప్రిన్సిపాల్ వి. వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. మైనారిటీ విద్యార్థుల హాజరును పెంచే విధంగా పలు సూచనలు చేశారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి బాగా చదువుకొని భవిష్యత్ లో తల్లితండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ పర్యటనలో జిల్లా మైనారిటి సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫర్హానా తీగం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ సూహు అలీషా పాల్గొన్నారు .

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరు మండలం గు(రాజుపాలెం రోడ్డు సమీపంలోని కృష్ణ వాటర్ ట్యాంకు వద్ద ఓ ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తలకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామానికి చెందిన షేక్ బడే హజార్(37), అబ్దుల్ రెహమాన్ (41) వంట పనిచేస్తూ జీవన సాగిస్తుంటారు. విధుల్లో భాగంగా వారు మైలవరం వంట పని నిమిత్తం వచ్చి ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగింది. రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు వెంటనే ఆటోలో వారిని మైలవరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని విజయవాడ ప్రభుత్వఆస్పత్రికి తరలించారు.



బైక్ జాతాలో భాగంగా తిరువూరు చేరుకున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ బైక్ జాతా

ప్రజాశక్తి - మైలవరం : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ జాతా సోమవారం మైలవరం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నూజివీడు రోడ్ సిఐటి యు కార్యాలయం వద్ద యుటిఎఫ్ జెండాను యుటి ఎఫ్ మైలవరం మండల శాఖ వ్యవస్థాపక అధ్యక్షులు పాల్ బాబూరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జనవరి 5,6,7,8 తేదీల్లో కాకినాడలో జరిగే స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్, జిల్లా అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అలవాల సుందరయ్య, జిల్లా కార్యదర్శి కె.గంగరాజు, మైలవరం యుటిఎఫ్ అధ్యక్షులు ఎం.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి వాడపల్లి వసంతరావు, సీనియర్ నాయకులు పి.వెంకటేశ్వర రెడ్డి, రామకష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : జనవరి నెల 5,6,7,8 తేదీలలో కాకినాడలో జరగ నున్న యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు ప్రచార జాత సోమవారం వినన్నపేట వచ్చింది. విస్సన్నపేట యుటిఎఫ్ కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు బి.సత్యనారాయణ రెడ్డి జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు మనోహర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు కె.శ్రీనివాస రావు, సుందరయ్య తదితర జిల్లా నాయ కులు భారీగా వచ్చి కాకినాడ యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బి.సిహెచ్. వి.సూర్యనారాయణ మాట్లాడుతూ విస్సన్నపేట మండలం నుంచి భారీగా యుటిఎఫ్ కార్యకర్తలు కాకినాడ వస్తారని తెలిపారు. అనం తరం వినన్నపేట మండలం పుట్రేల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ నాయకత్వం ప్రచార జాతలో పాల్గొన్నారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్. చంటి బాబు, ఎ.మురళీకృష్ణ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సిపిఎం నాయ కులు నాగరాజు, జ్ఞానరత్నం భారీగా యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచార జాతాలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- కార్యదర్శిగా చిమట వెంకటేశ్వరరావు, అధ్యక్షులుగా గుగులోతు గోపి నాయక్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు విజయవాడ స్థానిక బాలోత్సవ భవన్ లో నిర్వహించారు. ఈ మహాసభలో 21 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహాసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నూతన నాయకత్వం సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. సభలో పలు తీర్మానంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ తీర్మానాలు అమలు చేసేందుకు జిల్లా కమిటీ కృషి చేయాలని ఆయన కోరారు.

జిల్లా మహాసభ తీర్మానాలు : జిల్లాలోనీ సంక్షేమ హాస్టలకు, మౌలిక సదుపాయాలు కల్పించాలి, సొంత భవనాలు నిర్మించాలి, మెస్ చార్జీలు 3000కు పెంచాలి. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నిధులు కేటాయించి నూతన తరగతి గదులు నిర్మించాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ నాడు – నేడు పనులు వెంటనే పూర్తి చేయాలి. జీవో నెంబర్ 77 రద్దు చేయాలి. పెండింగ్ ఫీజు రియంబర్స్ విడుదల చేయాలి. నూతన విద్యా విధానం 2020ని రద్దు చేయాలి. తల్లికి వందనం ఈ విద్యాసంస్థల నుంచి అమలు చేయాలి. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి.

జిల్లా నూతన కార్యవర్గం

కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు అధ్యక్షులు జి. గోపి నాయక్, ఉపాధ్యక్షులుగా ఎం.కుమార్ నాయక్, ఎస్.కే జాహిద, టీ.కుమారస్వామి, టి.ప్రణితా, సహాయ కార్యదర్శిగా బి.మాధవ్, ఎం.జ్యొలిత, ఎం.చరణ్, కమిటీ సభ్యులుగా వి.షణ్ముఖ ఎస్.కె షరీఫ్

సిహెచ్.మోహన్ కృష్ణ, ఎస్.ప్రసాద్, డి.పెద్ద బాబు, ఎన్.కావ్య, పి.ఓజేస్విన్, ఎ.యోగి సత్య, ఎస్.కె కాజు, ఎస్.ప్రేమ్ ఎన్నికయ్యారు.

అవకతవకలపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న అవినీతి, అవకతవకలపై, మండల ఆదాయానికి జరుగుతున్న నష్టంపై జనవరి 4న జరగబోయే మండల సమావేశంలో చర్చ జరిగేలా అజెండాలో చేర్చాలని కంచికచర్ల ఎంపిటిసి బ(రె ఉదయ్ కిరణ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల అభివద్ధి అధికారి లక్ష్మీకుమారి, ఎంపీపీ మలక్ బషీర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని నిరుద్యోగ యువకులు వ్యాపారాలు పెట్టుకోవడానికి షాపులు లేవని, మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపుల అద్దెలు నెలకు కేవలం 1700 రూపాయలకే కొనసాగుతున్నాయని, తక్షణం మండలంకు సరైన ఆదాయం సమకూరాలంటే బహిరంగ వేలానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్లు ఉదయ్‌కిరణ్ పేర్కొన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపులకు బహిరంగ వేలం నిర్వహించి, అద్దెల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామాల మౌలిక వసతుల అభివద్ధికి ఉపయోగించాలని, లేనియెడల భవిష్యత్తులో దీనిమీద ఉద్యమ ప్రకటిస్తానని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - వీరులపాడు : ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ (ఆయా) వర్కర్లకు ఐదు నెలలు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి, ఎ.కమల డిమాండ్ చేశారు. సిఐటియు కమిటీ సమావేశం జుజ్జూరు మండల కేంద్రం గ్రామంలో, సుబ్బమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమాజంలో అట్టడుగున ఉన్న పేదవర్గాల వారు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో శానిటేషన్ కార్మికులుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, వీరికి దాదాపు ఆరు నెలల నుండి వేతనాలు పెడింగ్‌లో ఉన్నాయని, వెంటనే వాటిని చెల్లించాలని ఆమె కోరారు. పంచాయతీ కార్మికులు కూడా జీతాలు నాలుగు నెలల నుండి పెండింగ్‌లో ఉన్నాయని పంచాయతీ కార్మికులు జీతాలు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విఆర్ఎలకు రాత్రిపూట నైట్ డ్యూటీలు వేయడం సరైంది కాదని దాన్ని మార్పు చేయాలని అన్నారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు నెల నెలా సక్రమంగా పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు సెలవులు లేక అనారోగ్యంతో ఉండి కూడా డ్యూటీలు చేయాల్సిన పరిస్థితి



మాట్లాడుతున్న కమల

వస్తుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆశ వర్కర్లకు సెలవులు ఇవ్వాలని, రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు జీవోలు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ప్రజాస్వామ్యానికి భిన్నంగా, కార్మిక హక్కులను కాలరాస్తూ పాలన కొనసాగిస్తున్న, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, జరిగే పోరాటాల్లో కార్మిక వర్గం యావత్తు పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధపడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అహ్మద్ గౌస్ మధ్యన భోజన యూనియన్ నాయకురాలు పుల్లమ్మ ఆశ యూనియన్ నాయకురాలు సాయమ్మ,తిరుమల, పంచాయితీ విఆర్ఎ, స్కూల్ స్వీపర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 13 మంది ఎంపిక

ప్రజాశక్తి - మైలవరం : ఎపి రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైలవరం సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు సోమవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ ఇళ్ల రవి మాట్లాడుతూ 38 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారిలో 13 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యాన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలను కల్పించటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామన్నారు. అడ్మ్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్, ఇన్నొబ్‌స్సోర్స్ వంటి ప్రముఖ కంపెనీ వారు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. డాక్టర్ ఎన్.వెంకటాద్రి, పాల్గొన్నారు.

గంపలగూడెం ఎంపిడిఒగా నాగేశ్వరరావు

ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం ఎంపిడిఒగా బజ్జూరి నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బదిలీల పర్వం తెలిసిందే. అందులో భాగంగా ఎం.చెన్నయ్య గత జూలై నుంచి పదవి బాధ్యతలు స్వీకరించి, మధ్యంతర బదిలీల్లో భాగంగా, అమరావతి ఖజానా శాఖ బదిలీ అయ్యారు. అనంతరం ఉన్నతాధికారులు ఇఒపి ఆర్‌డిగా కొనసా గుతున్న దాకర పు బాబూ రావుకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు.

తప్పుల తడకలుగా ఎస్‌సి కులగణన

ప్రజాశక్తి - విస్సన్నపేట : ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జనాభా ప్రాతిపదికన ఎస్‌సిలను ఎబిసిడిలుగా విభజించే క్రమంలో ప్రభుత్వం వన్‌మాన్ కమిషన్‌ను నియమించిందని మాజీ సర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య అన్నారు. దీనిలో భాగంగా 2011 జనాభా ధామాషా ప్రకారం తమ సచివాలయాల ద్వారా కులగణన డిస్ప్లే చేశారు. దీనిలో భాగంగా మాదిగలను తక్కువ జనాభాగా చూపే క్రమంలో దళిత లీడర్లుగా ఉన్న కొంతమందిని క్రిస్టియన్ గాను మాదిగలను మాలలుగాను ఇతర కులాలుగా చూపించడం ద్వారా మాదిగ జాతి వారిని తక్కువగా చూపించి తద్వారా ఎక్కువ రిజర్వేషన్ పొందవచ్చనే కుటిల కులగణన జరిగిందని చెప్పారు. విస్సన్నపేట పట్టణ మాజీ సర్పంచి పల్లెపాం లక్ష్మయ్య (మాదిగ) రిజర్వేషన్ ద్వారా గతంలో సర్పంచ్ చేసినప్పటికీ ప్రస్తుతం లిస్టు ప్రకారం తనను క్రిస్టియన్‌గా చూపిస్తూ కుటిల కుల గణనకు తెరదించారని మాదిగలు సర్టిఫికెట్ల ప్రకారం హిందువుగా చూపించాలన్నారు. ఈ విషయమై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణికి ఫిర్యాదు చేశారు. ఈ విషయం తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణిని వివరణ కోరగా సదరు ఫిర్యాదుదారుడు గతంలో ఎస్‌సి హిందూ మాదిగ ఉందని ప్రస్తుతం సచివాలయంలో పరిశీలించగా ఎస్సీ క్రిస్టియన్‌గా చూపిస్తుందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి అటువంటిది ఏమైనా తప్పు దొర్లితే జిల్లా కలెక్టర్ దృష్టికి పంపిస్తామని తెలిపారు.

నిబంధనల ప్రకారం వేడుకలు నిర్వహించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలకు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశామని ప్రజలందరూ ఆహ్లాదకర వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. ఇబ్రహీంపట్నం సిఐ చంద్రశేఖర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాలతో డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించుకొనే వేడుకలకు ప్రజల భద్రతను దృష్ట్యా పోలీసులు సూచించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదన్నారు.

ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో సోమవారం ఘనంగా జరిగింది. కంచికచర్ల మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా జిల్లా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ యశ్వంత్, కోశాధికారిగా ఊటుకూరి కుమార్ చే జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాల సత్యం బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ఆర్య వైశ్యులందరూ కలిసికట్టుగా ఉండాలని, సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందుండాలని కోరారు. ఆర్యవైశ్యులు రాజకీయాల్లో సైతం క్రియాశీలక భూమిక పోషించాలని, సమస్యల పరిష్కారంలో ఐక్యంగా ఉండాలన్నారు.. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల మీద దాడులు జరిగినప్పుడు అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని, రాజకీయంగా ఎదగాలని, సమాజంలో సేవలు చేయాలని సూచించారు.. ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గువరపు వెంకట రాజారావు, ఆర్యవైశ్య మహిళా విభాగ అధ్యక్షురాలు కొప్పురావూరి రజినీ, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగ్ అధ్యక్షురాలు మోటమర్రి లక్ష్మి తదితరులు నూతన కమిటీని అభినందించారు.

అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి జగ్గయ్యపేట: ప్రభుత్వ భూమిని పర్యవేక్షించకుండా విధులను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిన వీఆర్వోలు రమేష్ మరియు వరలక్ష్మి లపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని మండలంలోని షేర్ మొహమ్మద్ పేటకు చెందిన అన్నెపాగ శ్రీనివాసరావు సోమవారం చిల్లకల్లులో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మండల అభివృద్ధి అధికారి జి.నితిన్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని త్రిపురవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి (సర్వే నెంబరు 104) జగ్గయ్యపేట రెవెన్యూ అధికారులు స్వాధీన పరుచుకోవడం జరిగింది. మండల అధికారి సహకారంతో గ్రామ రెవెన్యూ అధికారులు రమేష్ ,వరలక్ష్మి లు పర్యవేక్షణ చేయవలసి ఉన్నప్పటికీ వారు నిర్లక్ష్యంగా అవినీతికి పాల్పడ్డారని కాబట్టి వారిపై విచారణ చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

అమిత్ షా రాజీనామా చేయాలని ఆందోళనలు



బందరులో...

భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను విమర్శించిన కేంద్ర హెూం శాఖ మినిస్టర్ అమిత్ షా తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ సోమవారం కృష్ణాజిల్లా వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు.

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సిపిఎం పార్టీ నాయకులు టీ చంద్రపాల్, మచిలీపట్నం ఐద్వా నగర కార్యదర్శి కొడాలి. సుజాత, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎండి యూనస్, పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ధనుంజయరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి కె వి గోపాలరావు, ఐద్వా కమిటీ సభ్యులు బూర. భవాని పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** పెనమలూరు మండలం కామయ్య తోపు సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి షేక్ కాసిం, సిపిఐ పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జి మున్నంగి నరసింహారావు, సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనుమలూరు మండల మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మీ సిఐటియు పెనమలూరు మండలం నాయకులు షేక్ మస్తాన్వలి పాల్గొన్నారు.

అలాగే వామపక్షాల ఆధ్వర్యంలో కంకిపాడులో జరిగిన నిరసనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రంగారావు, జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఆజాద్, సిపిఎం మండల కార్యదర్శి తాడంకి.నరేష్, మండల కమిటీ సభ్యులు శివశంకర్, శ్రీహరి, జానమోజెస్, రవి, సిపిఎం నాయకులు రెడ్డియ్య, నాంచరయ్య పాల్గొన్నారు **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి ప్రధాన కూడలిలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల పార్టీ కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, బండారు కోటేశ్వరరావు, బళ్లా వెంకటేశ్వరరావు, కుంపటి బాబురావు, పార్టీ నాయకులు వెనిగళ్ళ వసంతరావు, యార్లగడ్డ కుటుంబరావు, బొందలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవిలో నిర్వహించిన కార్యక్రమంలో మోపిదేవి మండల సిపిఎం కార్యదర్శి బండి ఆదిశేషు, సిఐటియు నాయకులు మండల కమిటీ సభ్యులు సిరివెల్ల రాజశేఖర్, సిపిఎం కమిటీ సభ్యులు మరిదు సురేష్ బాబు, కొమ్ము జయ కర్ర వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ సుబ్బారావు మద్దాల వెంకటేశ్వరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు ఎల్ఐసి ఆఫీస్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యదర్శి బి రాజేష్, సిపిఎం టౌను సభ్యులు పి లక్ష్మణరావు, కీర్తి, నిమ్మది ప్రశాంతి పాల్గొన్నారు. అలాగే ఉయ్యూరు ఐదో వార్డు శాఖ ఆధ్వర్యంలో హరిజనవాడలో నిరసన తెలియజేసారు. సిపిఎం నాయకులు నిమ్మాది ప్రశాంతి, నిమ్మాది నాగమణి, కావలి వీరమ్మ, ముడి దుర్గా, మల్లమ్మ, సరస్సు, డప్పు కళాకారులు ముడి వెంకటేశ్వరరావు, జీడి శ్రీహరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక నెహ్రూచౌక్‌లో వామపక్షాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో సిపిఎం, సిపిఐ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేశారు. వామపక్ష నాయకులు ఆర్‌సిపి రెడ్డి, గూడపాటి ప్రకాష్‌బాబు, దళిత నాయకుడు పొంగులేటి జయరాజు, గంజి వరప్రసాద్, సింగవరపు రాంబాబు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని, పి.వీరమ్మ, బి.అరుణ, లంకా సురేంద్ర, ఆర్.కొండ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోసూరి శివ నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో జుజ్జువరపు యోసేపు, కే.కొండలు, మేరుగ ఆదిశేషు, శాంతకుమారి, ఈడుపుగంటి డేవిడ్ రాజు, గురువింద పల్లి ఎలీషా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** సిపిఎం గుడ్లవల్లేరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జేమ్స్‌పేట సంతసెంటర్‌లో నిరసన తెలిపారు. సిపిఎం మండల బాధ్యులు బి.వి.శ్రీనివాసరావు, ఆక్సలరీ శాఖ కార్యదర్శి మేకల యేసురత్నం, సభ్యులు దలాయి కుమార్, జయలక్ష్మి నాగరాజకుమారి, అరేపల్లి రమాదేవి,అనగాని నాగమణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోడూరు :** కోడూరు ప్రధాన సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కోడూరు మండల కార్యదర్శి పోలబత్తిన మోహన్ రావు, సిపిఎం సీనియర్ నాయకులు కొపనాతి తాతయ్య, నాదెండ్ల ఈశ్వరరావు, జొన్నలగడ్డ గోపాలరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమితషా ను పదవి నుండి బర్తరఫ్ చేయాలని, బే షరతుగా మోధీ దేశ ప్రజల కు క్షమాపణ చెప్పాలని సిపిఎం క్రిష్ణా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ టివి లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. సోమవారం ఉంగుటూరు సెంటర్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో లక్ష్మణస్వామితోపాటు పార్టీ మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, భీమవరపు సుబ్బారెడ్డి, పిల్లి రాజారావు, పులి శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో యంఆర్ఓ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. వెంకటేశ్వరరావు, సీపిఐ నాయకులు కాట్రగడ్డ జోషి, సీపీఐ నాయకులు కట్టవరపు విజయరావు, నూతక్కి మోహనరావు,కట్టవరపు మోహన్ రావు, సీపియం నాయకులు కల్లం వెంకటేశ్వరవు. అనుమోలు వెంకటేశ్వరవు,బడుగు మరియదాసు, మిరప నాగేశ్వరవు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లిలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన నిరసనలో సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ గోష్, బొడ్డు నాగరాజు, పొదిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) :** మొవ్వ మండలం కూచిపూడి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం జిల్లా పార్టీ సీనియర్ నాయకులు వాకా రామచంద్రారావు, మండల పార్టీ కార్యదర్శి శీలం నారాయణరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పాలపు వెంకటాద్రి, కాకి రాజశేఖర్, బొల్లా సుబ్రహ్మణ్యం, పార్టీ సీనియర్ నాయకులు మద్దుల బసవరావ్, పామర్తి కోటేశ్వరరావు, చిగురుపల్లి సుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, పామర్తి సుబ్బారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** సిపిఎం ఆధ్వర్యంలో ఘంటసాలపాలెంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిరసన తెలియజేసారు. సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, నాయకులు కరీముల్లా, భలే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉంగుటూరు మండలంలో...


మొవ్వ మండలంలో...


రాణించిన విద్యార్థులు

బాలోత్సవ్‌లో 'స్రవంతి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28,29 తేదీలలో విజయ ఇంజనీరింగ్ ఉమెన్స్ కాలేజ్ ఎనికేపాడులో 11వ బాలోత్సవ్ నిర్వహించారు. ఈ బాలోత్సవ్‌లో 50 స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. బాలోత్సవ్ కార్యక్రమంలో స్థానిక స్రవంతి హై స్కూల్ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచి అకాడమీక్, కల్చరల్ విభాగంలో బహుమతులు సాధించారు. కల్చరల్ విభాగంలో రన్నర్స్ గా ఓవరాల్ ఛాంపియన్ సాధించారు. జూనియర్ మైమింగ్ ,సీనియర్ నాటిక , సీనియర్ జానపద నత్యం, సీనియర్, జూనియర్ క్విజ్ , కోలాటం,సీనియర్ కథా విశ్లేషణ లో ప్రధమ స్థానాలు, జూనియర్ ఏకపాత్రాభినయం, జూనియర్ న్యూస్ రైటింగ్, జూనియర్ దేశభక్తి గీతాలాపన లో ద్వితీయ స్థానాలు, బేబీ జూనియర్స్ అక్షరాలు ఏరుట, సబ్ జూనియర్ నీతిపద్యం , జూనియర్ న్యూస్ రైటింగ్, సీనియర్ స్పెల్ బి సీనియర్ మైమింగ్ లో లితతీయ స్థానాలులి సాధించారని అభినందన సభలో ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకష్ణ తెలియజేశారు. విజేతలను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.



మొక్కలు నాటి సంరక్షించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : పర్యావరణ పరరిక్షణ, వాతావరణ సమతుల్యతకు మొక్కలునాటి సంరక్షించడం అంద రిబాధ్యతని ఉయ్యూరు నగరపంచాయతీ చైర్మన్ వి.సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో సోమవారం వైద్యశాల అభివద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదే వ్, పట్టణ సీఐ టీవీవీ రామారావుతో కలసి మొక్కలు నాటారు. విచక్షణా రహితంగా చెట్లు నరికివేయడం వల్ల వాతవరణ సమతుల్యత దెబ్బ తింటుందన్నారు. వినయ్‌కుమార్, బి.మానిక్యం, వైద్యశాల సూపరింటెండెంట్ మురళి, అంజిబాబు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావును ఇటీవల సాగునీటి సంఘాలకు ఎన్నికైన నూతన అధ్యక్షులు కలసి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద మందపాకల సాగునీటి సంఘం అధ్యక్షుడు అప్పికట్ల రవీంద్రబాబు శ్రీనివాసరావును కలిసి పూలదండలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, గోగినేని సోమశేఖర రావు, అప్పికట్ల రవీంద్రబాబు, అప్పనాతి సత్యనారాయణ పాల్గొన్నారు.


కనపర్తి శ్రీనివాసరావును కలిసి సత్కరిస్తున్న దృశ్యం

యుటిఎఫ్ స్వర్ణోత్సవ జాతా ప్రారంభం



ఉయ్యూరులో జాతా ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : కాకినాడ లో జనవరి 5,6,7,8 వ తేదీలలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం యు టి ఎఫ్ ప్రచార జాత ఉయ్యూరు లోని నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రం కార్యాలయ ప్రాంగణం నుండి రాష్ట్ర కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు ప్రారంభించారు. రిటైర్డు ఎంఈఓ, యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి కె. ఆనంద్ విశ్వమోహన పతాకావిష్కరణ చేసిన అనంతరం యుటిఎఫ్ ఉద్యమ గీతాలా పనతో ఉయ్యూరు సెంటర్ మీదుగా ర్యాలీగా బయలుదేరింది. జాతాలో జిల్లా ప్రధాన కార్యదర్శి, బి కనకరావు , అధ్యక్షుడు సౌఖత్ హుస్సేన్, గౌరవాధ్యక్షులు లెనిన్ బాబు , సహాధ్యక్షుడు నీలం ప్రభాకర్ జిల్లా కార్యదర్శులు పివీ. రమణ, అబ్దుల్ హబీబ్ బ్, ఉద్యమ గీతాలు పాడుతూ నినాదాలు ఇస్తూ జాత కొనసాగింది. తోట్లవళ్లూరు ప్రధాన కార్యదర్శి విజయశ్రీ ,పమిడిముక్కల తోట్లవల్లూరు ,ఉయ్యూరు, కంకిపాడు ,పామర్రు, పమిడిముక్కల, యూటీఎఫ్, మండల శాఖ బాధ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.. **ప్రజాశక్తి-గన్నవరం :** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే యూటీఎఫ్ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సావాలలో భాగంగా ప్రచార యాత్ర సోమవారం గన్నవరం చేరింది. స్థానిక సంఘ కార్యాలయం వద్ద యూటీఎఫ్ జెండాను నాగేశ్వరరావు ఎగురవేసి మాట్లాడారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఏ ఉమావ మహేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి.కనకారావు. లెనిన్ బాబు, నీలం ప్రభాకర్, మరీదు వరప్రసాద్, పి.ప్రసాదరావు, జి. రాజాబాబు, రవిబాబు, శివ ప్రసాద్, డి.కుమార్, కర్ర వరప్రసాద్, మాణిక్యాలరావు, రామకష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడం, రాజ్యాంగ విలువలు కాపాడుకోవడం లక్ష్యంగా యుటిఎఫ్ సంఘం పనిచేస్తుందని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి కే ఏ ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ ప్రచార యాత్ర గుడ్లవల్లేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోగా యుటిఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కృష్ణాజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షౌకత్ హుస్సేన్, కనకారావు, గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకర్, జిల్లా కార్యదర్శులు ఎల్ నరేంద్ర, ఏ, వి వరలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి పి హరిశ్రీనివాస్ పాల్గొన్నారు **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ నెహ్రూ చౌక్ సెంటర్లో అనేక మంది ఉపాధ్యాయులు ఆనందోత్సాహాల మధ్య జాతకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె ఏ ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు, జిల్లా అధ్యక్షులు షౌకత్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులు బాబు, సహ అధ్యక్షులు నీలం ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు విలువైన, నాణ్యమైన వస్తు సామాగ్రిని పంపిణీ చేశారు. ఎస్‌బిఐ పాన్ ఇండియా సిఎస్ఆర్ యాక్టివిటీస్ ఆఫ్ గ్రేడింగ్ అంగన్వాడీ కేంద్ర అమరావతి సర్కిల్ మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు అవసరమైన, వంట సామాగ్రి, ఎల్‌సిడి టివి కిడ్స్, చిల్డ్రన్స్ ప్లేయింగ్ కిడ్స్, వాటర్ ఫిల్టర్, ప్లేట్స్, గ్లాసులు, స్కూల్ బ్యాగ్స్, బుక్స్, పెన్సిల్ బాక్స్ జారుడు బల్ల, వాటర్ బాటిల్స్, బాస్కెట్‌బాల్స్, ఊగుడు గుర్రంతో పాటు, పలు రకాల ఆట వస్తువులను ఎస్‌బిఐ పాన్ ఇండియా సిఎస్ఆర్ యాక్టివిటీస్ ఆఫ్ గ్రేడింగ్ చైర్మన్ లక్ష్మీరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ విజయవాడ అర్బన్ ప్రాజెక్టు సూపర్‌వైజర్లు వి.విజయ, వి.నాగమణి, అంగన్వాడీ కేంద్ర సిబ్బంది, గిరిపురం అంగన్వాడీ కేంద్ర 1 కార్యకర్త సునీత, వెంకటేశ్వర మాన్యం2 అంగనవాడీ కార్యకర్త కళావతి, వాంబే కాలనీ 9 కార్యకర్త పద్మ,ప్రకాష్ నగర్ 2 సుజాత, తల్లులు, అంగన్వాడీ కేంద్ర హెల్పర్లు పాల్గొన్నారు.

ఇంటితాళం పగలగొట్టి చోరీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని గరికపాడులో సోమవారం పట్టపగలు దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన పిన్నెల్లి యుగంధర్ కుటుంబ సభ్యులు వరి పొలంలో నాటు వేసుకునేందుకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తాళం పగలగొట్టి లోపలకు దూరిన దుండగులు రెండు బంగారపు ఉంగరాలు, ఒక చైన్ తీసుకువెళ్లారు. పొలం నుండి వచ్చిన యుగంధర్ కుటుంబసభ్యులు ఇంట్లో దొంగతనాన్ని గమనించి చిలకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్లూస్ టీమ్ సంఘటనా స్థలం వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల నుండి వివరాలు తెలుసుకొని వేలిముద్రలను సేకరిస్తున్నారు.

అమిత్ షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ నిరసనలు

ప్రజాశక్తి - గంపలగూడెం : కేంద్ర హోం మంత్రి అమిత్ షా యావత్తు భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎన్టీఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. ఇటీవల పార్లమెంట్‌లో అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఎగతాళి చేసినట్లు ఆరోపించారు. సోమవారం స్థానిక మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోట కళ్యాణ్ మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి, పదవిని అనుభవిస్తూ, ఇటువంటి ఎగతాళి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారామరెడ్డి, మండల కార్యదర్శి మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, దివ్య నాగేశ్వరరావు ఉన్నారు. **ఎ.కొండూరు :** కంభంపాడు గ్రామ మెయిన్ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.వెంకటేశ్వరావు మాట్లాడారు. సిపిఎం ఎ.కొండూరు మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సిపిఎం నాయకులు జెట్టి వెంకటేశ్వరావు, రావుల రామకృష్ణ, ఎస్. ఆనందరావు, సిహెచ్. కృష్ణ, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్యాము, రమేష్, ఇస్సాకు, ఆటో, ముఠా, రిక్షా కార్మికులు పాల్గొన్నారు. **తిరువూరు :** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షా తన మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ ప్రజల కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో తిరువూరు బోసు బొమ్మ సెంటర్లో నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, మేకల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



గంపలగూడెంలో ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు



విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం



ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావుకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

విద్యార్థులు సేవాభావాన్ని అలవరచుకోవాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులు సేవా భావాన్ని అలవరచుకొని అభాగ్యులకు అండగా నిలవాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. పాఠశాల స్థాయిలోనే సేవా భావం, వివిధ వస్తువుల క్రయ, విక్రయాలపై అవగాహన ఉండాలనే లక్ష్యంతో సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రైన్స్ పాఠశాలలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్టాల్స్ ఏర్పాటు చేసిన వివిధ ఆహార పదార్ధాలు, కూరగాయలు, పండ్లును ఎంఎల్ఎ పరిశీలించారు. పలు వస్తువులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామివేత్త రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా పాఠశాల స్థాయిలోనే ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దీని వల్ల పాఠశాల స్థాయిలో అవగాహన కలుగుతుందని, మరింత మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రావడానికి దోహదపడుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్ పణి ప్రసాద్ ముక్తేవి. ప్రిన్సిపల్ సుధా ప్రవీణ మాట్లాడుతూ ప్రదర్శన ద్వారా వచ్చిన ఆదాయంతో నగరంలోని అనాధ, వృద్ధాశ్రమాలకు విరాళాలు అందజేస్తామని తెలిపారు.

ఉత్సాహంగా 'సుధాకర్ ఐడియల్' వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణలంకలో ఉన్న సుధాకర్ ఐడియల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోమవారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు 'ఐడియల్ వార్షికోత్సవ్ - 2024' అనే పేరుతో ఐడియల్ 17వ వార్షికోత్సవ ఉత్సవాలు మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులచే ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర - అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (విజయవాడ సౌత్) యు.బంగారు రాజు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలను మొబైల్ పట్ల అవగాహన సైబర్ క్రైమ్ పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో తెలిపారు. గత సంవత్సరం పదో తరగతిలో అత్యధికమార్కులు 594 సాధించిన విద్యార్థులు పి.వి.సాయి దీప్య, వై.మురళిప్రియ, 592 మార్కులు సాధించిన ఎం.అజయ్‌కిరణ్, 590 మార్కులు సాధించిన ఆర్ నిఖిత శ్రీలకు ప్రోత్సాహకాలను అందజేశారు. ప్రత్యేక అతిథిగా, నగరంలో ఉన్న బ్రెస్ట్ సర్జన్, అంకాలజిస్ట్, బ్రెస్ట్ సర్జన్ డాక్టర్ చైత్ర సొంతినేని విద్యార్థులకు చిన్నతనం నుండే ఎలాంటి ఆహారపు అలవాట్లు తీసుకోవాలి, యుక్త వయసులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కేన్సర్ పట్ల అవగాహన కల్పించారు. సుధాకర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుధాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశిస్తూ నేటి బాలలే రేపటి పౌరులుగా మెలగాలన్నారు.

చిల్లకల్లులో సైన్స్ ఫెయిర్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నలాజికల్ మ్యూజియం (విఐటిఎం) బెంగళూరు వారి సహకారంతో, పాఠశాల విద్య కమిషనర్ ఆదేశాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో మండలంలోని చిల్లకల్లు విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి ఎల్.చిట్టిబాబు ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని తపోవన్ పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండో బహుమతి గెలుపొందారు. ఈ పోటీలోని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎల్.చిట్టిబాబు మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు జనవరి 3వ తేదీ విజయవాడలో జరిగే సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. సైన్స్ పట్ల కొత్త ఆలోచన, సైన్స్ వలన సామాన్యుల జీవితాలను మేలు కలిగే అంశాలను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సైన్స్ కో ఆర్డినేటర్ జె.సుదానంద్, సైన్సు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ విజేత జ్యోతిరెడ్డికి అభినందన

ప్రజాశక్తి - వత్సవాయి : ఇటీవల గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 44 వ ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో వత్సవాయి మండలం, గ్రామానికి చెందిన కురుగుంట్ల జ్యోతి రెడ్డి రన్నింగ్ 100 మీటర్స్, 200 మీటర్స్, 5 కె ఏం వాకింగ్‌లో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకుని, ఫిబ్రవరిలో రాజస్థాన్లో జరగనున్న నేషనల్ మీట్ కు సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా వారు జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్యోతి రెడ్డిని శాసనసభ్యులు తాతయ్య అభినందించి, సర్టిఫికెట్, మెడల్స్‌ను అందజేశారు.

కిశోరి వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి - తిరువూరు : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తిరువూరులోని షాదిఖానాలో కిశోరి వికాసం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. 11 ఏళ్ల నుండి 18 ఏళ్ల వరకు విద్యా, వైద్యం, ఆత్మ రక్షణ, బాల్య వివాహాలను అరికట్టడం, లైంగిక వేధింపులు, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లింగ వివక్ష, నైపుణ్యం అంశాలపై శిక్షణ ఇచ్చారు. మన సమాజంలో అత్యంత తీవ్రమైన సమస్య ఆడ పిల్ల భద్రత అని, దీన్ని అరికట్టాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పిలుపుని చ్చారు. ఎంపిడిఒ సిహెచ్‌రవిబాబు, సిడిపిఒ సత్యవతి, ఎపిఒ మున్ని, ఎంఇఒ శ్యామ్, కౌన్సి లర్స్ అబ్దుల్ హుస్సేన్, నాళ్ల సురేంద్ర, షాది ఖాన కమిటీ చైర్మన్ మస్తాన్ పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి తండాలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. 30 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నామని, తాత కుంట్ల తండాలో 500 లీటర్ల బెల్లం ఊట కూ డా ధ్వంసం చేశామని సిఐ జె.శ్రీనివాసరావు తెలిపారు.

మానవ హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: హక్కులపై అవగాహన, విధివిధానాల రూపకల్పనలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రముఖ న్యాయవాది, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ (గ్రా) నందిగామ డివిజన్ లీగల్ అడ్వైజర్ జూనెబోయిన శ్రీనివాసరావు (జె ఎస్ ఆర్) అవగాహన కల్పించారు. పట్టణంలోని ఆయన నివాసంలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం(గ్రా) జిల్లా మహిళా చైర్ పర్సన్ పోలంపల్లి రాధా ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ సంఘంలో పనిచేసే ప్రతి ఒక్కరికి వారి వారి పనితీరును బట్టి పదోన్నతులు, సభ్యత్వ రుసుము విషయంలో అందరికీ వారి వారి పదవులను అనుసరించి సభ్యత్వ రుసుము ఉండేలా నిర్ణయం, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ సంఘంలో పనిచేసే ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం, సంస్థ గుర్తింపు కార్డు మంజూరు తప్పనిసరిగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా మహిళా చైర్ పర్సన్ పోలపల్లి రాధాను నందిగామ డివిజన్ లీగల్ అడ్వైజర్ జూనెబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు సత్కరించారు.

విఎంసి ఖజానాకు గండికొట్టే విధంగా...

చేతులు మారుతున్న ముడుపులు

సమగ్ర విచారణ చేయాలి - స్టాండింగ్ కమిటీ నిర్ణయాలు, అజెండాఅంశాలపై విలేకరుల సమావేశంలో దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశాల్లో తీసుకుంటున్న నిర్ణయాలు, ఆమోదాలు, అజెండాలోకి తీసుకొస్తున్న పలు అంశాలు విఎంసి ఖజానాకు గండికొట్టేలా ఉండటంతో పాటు భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారేలా ఉంటున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఆరోపించారు. స్థానిక గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసి సోమవారం విలేకరుల సమావేశంలో కాశీనాథ్ మాట్లాడారు. కౌన్సిల్ సమావేశాలు ఎంత ప్రాధాన్యతతో అదే స్థాయిలో స్టాండింగ్ కమిటీ సమావేశాలు కూడా అంతే ప్రాధాన్యత సంతరించుకుంటాయన్నారు. ప్రధానంగా స్టాండింగ్ కమిటీలో ఆర్థిక పరమైన అంశాలు ఎక్కువగా చర్చించి, నిర్ణయాలు చేస్తుంటారని అన్నారు. కానీ ఈ సమావేశాలు జరుగుతున్న తీరు, అజెండాలోకి వచ్చే ఆర్థిక పరమైన అంశాలను పరిశీలిస్తే కార్పొరేషన్ విలువైన ఆస్తులను కారు చౌకగా కాంట్రాక్టర్లకు కట్టబెట్టడం, విఎంసి ఖజానా కాళీ అయ్యే నిర్ణయాలు చేయడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే రీతిలో శనివారం (ఈ నెల 28న) జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశం అజెండాలోని పలు అంశాలు, చేసిన నిర్ణయాలను పరిశీలిస్తే అనేక భయానక, ఆందోళనకర అంశాలు వెలుగు చూస్తాయని అన్నారు. ఈ నెల 28న మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘం సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలు, ఆమోదించిన పలు తీర్మానాలు, తిరస్కరించిన అంశాలను పరిశీలిస్తే భారీ స్థాయిలో అక్రమాలకు తావిచ్చే విధంగా సమావేశం తీరు ఉందని అన్నారు. స్థాయి సంఘం చేసిన ఇటువంటి తీర్మానాలపై నగర కమిషనర్ సమగ్ర విచారణ జరిపించాలని, లేనట్లయితే ఆందోళన చేయాల్సి వస్తోందని డిమాండ్ చేశారు. శనివారం జరిగిన స్టాండింగ్ కమిటీ అజెండాలోకి తీసుకొచ్చిన రెండు, మూడవ అంశాలను పరిశీలిస్తే... తప్పని సరిగా అక్రమాలు దిశగా స్టాండింగ్ కమిటీ సమావేశాలు నడుస్తున్నాయని తెలుస్తుందన్నారు. స్వచ్ఛత సర్వేక్షణ్ 2020 కార్యక్రమానికి సంబంధించి శానిటేషన్ కాంట్రాక్టర్లకు చెల్లించాలని రూ.33.60 లక్షల మేర రెండు వేర్వేరు బిల్లులను ఇప్పుడు జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశానికి తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక సర్కిల్‌కు చెందిన ఆనాటి ఎఎంఒహెచ్‌కు సంబంధించి ఫోర్జరీ సంతకాలతో కూడిన శానిటేషన్ కాంట్రాక్టర్ల బిల్లులు 2020లో పెద్దఎత్తున దుమారం రేగి, ఆనాడు చెల్లింపులు జరగకుండా ఆగిపోయిన విషయం తెలిసిందేనన్నారు. ఇటువంటి బిల్లులు ఇప్పుడు ఎందుకు తీసుకొచ్చినట్లని ప్రశ్నించారు. ఎస్టేట్‌కు సంబంధించిన కర్మల భవనాలు, ఇతర విలువైన అనేక ఆస్తులను అశ్రిత పక్షపాతం, ముడుపుల ఎవరయితే ముట్టచెప్పారో వారికి కట్టబెట్టే నిర్ణయాలు జరిగాయన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.